

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

బుధవారం
25 నవంబర్ 2026

పేజీలు : 8





మహా మార్ట్ సూపర్ మార్కెట్లో అర్ధరాత్రి చోరీ

మల్యాల నవంబర్ 24 (జనంసాక్షి)

మల్యాల ఎక్స్ రోడ్ నుండి జగిత్యాల వెళ్లే ప్రధాన రహదారి వెళ్లే దారిలో గల మహా మార్ట్ సూపర్ మార్కెట్లో సోమవారం అర్ధరాత్రి దొంగతనం జరిగింది. 3సీసీ కెమెరాలను,షట్టర్ల తాళాలను పగలగొట్టి లోపలికి ప్రవేశించి,రూ. 20 వేల నగదు,ఒక సెల్ ఫోన్, కొన్ని నిత్యావసర వస్తువులు దొంగిలించినట్లు సూపర్ మార్కెట్ నిర్వాహకులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీమ్ వచ్చి వేలిముద్రలు సేకరిస్తున్నారు.



దిగ్విజయంగా కొండగట్టు 47వ గిరి ప్రదక్షిణ

సుమారు లక్షల మందికి పైగా పాల్గొన్న భక్తులు

మల్యాల నవంబర్ 24 (జనం సాక్షి)



చిలుకూరి బాలాజీ శివాలయ అర్చకులు రామదాస్ సురేశ్ ఆత్మారాం ఆధ్వర్యంలో తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు 47 వ గిరి ప్రదక్షిణ మంగళవారం దిగ్విజయంగా ముగిసింది.సుమారు లక్ష మందికి పైగా భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. లకార్తీక పౌర్ణమి ఆంజనేయస్వామి దేవస్థానములో సుమారు 60 సంవత్సరాల అనంతరం నిర్వహిస్తున్న చందనోత్సవ నిజరూప దర్శనానికి,స్వామి వారి పర్వదినం కావడంతో భక్తులు గిరి ప్రదక్షిణలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో తులసి మాత పూజలు

పెద్ద కొడపగల్ నవంబర్ 24 (జనంసాక్షి):

పెద్ద కొడపగల్ మండలంలోని కాటేపల్లి గ్రామంతో పాటు పలు గ్రామాలలో మంగళవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా తులసి మాత పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తులసి కోటలను పసుపు, కుంకుమ, రకరకాల పూలు, మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. తులసి మాత వద్ద దీపారాధన చేసి ప్రదక్షిణలు చేశారు. కుటుంబ సభ్యులందరూ ఆయురా రోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని వేడు కున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు



పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పూజారులు, గ్రామస్తులు, బంధువులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌కు ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 24, (జనంసాక్షి) :

ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ మహేష్ బిగితే అధికారులను ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌ను మంగళవారం జిల్లా ఎస్పీ మహేష్ బిగితే ఆకస్మికంగా తనిఖీ చేసి, స్టేషన్ పరిసరాలు, నిర్వహణ రికార్డు లు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. అదేవిధంగా నేరాల నియంత్రణకు, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. ఆనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, నమోదైన కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేదిలేదని స్పష్టం చేశారు. రాత్రి సమయాల్లో గ్రామాల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేసి దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, గ్రామాలను తరుచూ సందర్శిస్తూ సీసీ కెమెరాల ప్రాముఖ్యత, సైబర్ నేరాలు, గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ తనిఖీలో సీఐ వెంకటేష్, ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ విద్యుత్ తీగలతో ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

రాజన్న సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 24(జనంసాక్షి);

వ్యవసాయ పొలాల వద్ద వన్యప్రాణుల వేట కోసం అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలకు, వన్యప్రాణుల ప్రాణాలకు ముప్పు కలిగించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే హెచ్చరించారు.వన్యప్రాణుల వేట కోసం విద్యుత్ తీగలు ఏర్పాటు చేయడం, వన్యప్రాణులను చంపడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు.ఇలాంటి ప్రమాదకరమైన చర్యల వల్ల అటవీ జంతువులతో పాటు వ్యవసాయ పనుల నిమిత్తం పొలాల వద్దకు వెళ్లే రైతులు, కూలీలు, పశువులు సైతం ప్రాణాపాయానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు.

ప్రజలు ఎవరూ ఇలాంటి అక్రమ చర్యలకు పాల్పడవద్దని, వన్యప్రాణుల వేటగాళ్లు సైతం ఇటువంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.ఎవరైనా అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలకు లేదా వన్యప్రాణుల ప్రాణాలకు హాని కలిగించినట్లు గుర్తిస్తే ఉపేక్షించేది లేదని, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.



ఎల్లారెడ్డి అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డితో

ఎమ్మెల్యే మదన్ మోహన్ భేటీ

అభివృద్ధి పనులకు అనుమతులు, నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 24 (జనం సాక్షి)



ఎల్లారెడ్డి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పలు అభివృద్ధి పనులకు అనుమతులు, నిధులు మంజూరు చేయాలని కోరారు.ఈ సందర్భంగా కాళేశ్వరం 22వ ప్యాకేజీ పనులకు క్యాబినెట్ ఆమోదం, ఎల్లారెడ్డిలో ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు, సుమారు రూ.6 కోట్లతో నూతన మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణం, నాగిరెడ్డిపేటతో పాటు ఎల్లారెడ్డిలో ఎంపీడీవో కార్యాలయాల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే గాంధారి మండలంలోని బాన్సువాడ?ఉప్పల్‌వాయి రహదారిపై హై లెవల్ బ్రిడ్జిల పునర్నిర్మాణానికి ఆర్‌అండ్‌బీ శాఖ ద్వారా పరిపాలనా అనుమతులు ఇవ్వాలని కోరారు. తాడ్వాయి మండలం యెర్రపహాడ్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.ఎమ్మెల్యే ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, అభివృద్ధి పనులకు సకాలంలో అనుమతులు, నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కార్యాలయం తెలిపింది. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి నాబార్డ్ నిధులు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.



రోడ్డు ప్రమాదంలో మణికుమార్ మృతి

కుటుంబానికి అండగా ఉంటామని కేసీఆర్ భరోసా

ముస్తాబాద్ నవంబర్ 24 (జనంసాక్షి)

ముస్తాబాద్ మండలం బంధనకల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మణికుమార్ మృతి చెందారు. ఆయన ఎర్రవెల్లిలోని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నివాసంలో అటెండర్‌గా పనిచేస్తున్నారు. మణికుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు. జిల్లా ఎస్పీ మహేష్ గితే ఆస్పత్రిని సందర్శించారు.మణికుమార్ మృతి పట్ల కేసీఆర్, ఆయన సతీమణి శోభమ్మ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియలను దగ్గరుండి నిర్వహించాలని ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్‌కు, ముస్తాబాద్ మాజీ జెడ్పీటీసీ శరత్ రావుకు కేసీఆర్ సూచించారు.అంత్యక్రియల ఖర్చులన్నీ తామే భరిస్తామని, భవిష్యత్తులోనూ మణికుమార్ కుటుంబానికి అండగా ఉంటామని కేసీఆర్ భరోసా ఇచ్చినట్లు తెలిసింది. మణికుమార్ సోదరి పెళ్లి కూడా తామే చేస్తామని కేసీఆర్ దంపతులు హామీ ఇచ్చినట్లు సమాచారం. కుటుంబ పరిస్థితులను తెలుసుకుని ఆర్థిక సహాయం అందించే అవకాశం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. బదనకల్ గ్రామంలో రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి మండల స్థాయి బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

కమాన్‌పూర్ శివాలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



కమాన్‌పూర్, నవంబర్ 24, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని శివాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్తీక మాసం చివరి పౌర్ణమి కావడంతో మంగళవారం తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివ చ్చారు. ఆలయ అర్చకులు గడియారం వేణు శర్మ వేదమంత్రోచ్చా రణల మధ్య స్వామివారికి రుద్రాభిషేకం, బిల్వార్చన, ప్రత్యేక అలంక రణ, హార తులు నిర్వహించారు. శైవ క్షేత్రం శివనామ స్మరణతో, హర హర మహాదేవ్ నినాదాలతో మార్మోగింది. భక్తులు ఉపవాస దీక్షతో స్వామి వారిని దర్శించుకుని అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేసి మొక్కు లు చెల్లించుకున్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్తీక దీపా లు వెలిగించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని ఉసిరి చెట్టు కిం ద, బిల్వ చెట్టు కింద భక్తులు 365 వత్తుల దీపాలను వెలిగించి, దీప దానం చేశారు. ఆలయ అర్చకులకు భక్తులు ఉసిరి దీపాలను, గుమ్మడి కాయలను దానం చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

నాగారంలో మెడ్‌ప్లస్ ఉచిత వైద్య శిబిరం ప్రారంభం



కమాన్ పూర్ , నవంబర్ 24 (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలంలోని నాగారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పొనగంటి కుమార్ ఆధ్వర్యంలో మెడ్‌ప్లస్ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో ప్రజలకు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. గ్రామ ప్రజలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

గడ్డం ఇందుప్రియకు ఆకుల కల్పన శుభాకాంక్షలు

మహిళల హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా కృషి చేయాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 24 (జనం సాక్షి)తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా నియమితులైన గడ్డం ఇందు ప్రియను కామారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆకుల కల్పన మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా ఇందుప్రియను శాలువాతో ఘనంగా సన్మానించి, నూతన బాధ్య తలు చేపట్టినందుకు శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం గడ్డం ఇందు ప్రియ మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఐక్యం గా ఉంటూ మహిళ ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయా లని సూచించారు. మహిళల హక్కులు, సంక్షేమం, సాధికారత కోసం ప్రజల్లో ఉంటూ వారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

బీసీ సంక్షేమ సంఘం కమాన్‌పూర్ మండల అధ్యక్షుడిగా పెండ్ల నారాయణ



కమాన్‌పూర్, నవంబర్ 24 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కమాన్‌పూర్ మండల అధ్యక్షుడిగా నాగారం గ్రామానికి చెందిన పెండ్ల నారాయణ యాదవ్ (తండ్రి కొమురయ్య) ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ నియామక పత్రాన్ని జారీ చేశారు. ఈ నియామకం ఈ రోజు నుంచి అమలులోకి వస్తుంద ని ఆ పత్రంలో పేర్కొన్నారు. మీ నాయకత్వంలో బీసీ వర్గాల హక్కుల సాధ న, ఐక్యత మరియు సామాజిక అభివృద్ధి కోసం మీరు అందించే సేవ లు సమర్థవంతంగా నిర్వహిస్తారని ఆకాంక్షిస్తున్నామని జిల్లా అధ్యక్షులు తెలిపారు.

అవినీతి రహిత మున్సిపాలిటీ మంథని

విలేకరుల సమావేశంలో మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్



మంథని, నవంబర్ 24, (జనంసాక్షి) : రాష్ట్రంలో అవినీతి రహిత మున్సిపాలిటీగా మంథని కి పేరు ఉందని, మంత్రి శ్రీధర్ బాబు విమర్శించే అర్హత పుట్ట మధుకు లేదని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి తో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మంత్రి శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబులను విమర్శించడమే పనిగా పెట్టుకున్న పుట్ట మధు మతిభ్రమించిందని ఆయన పేర్కొన్నారు. వేలాది కోట్లతో మంతిని ప్రాంత అభివృద్ధికి బాటిల్ వేస్తున్న శ్రీధర్ బాబు ఏ ఒక్క రోజు కమిషన్లకు కక్కుర్తి పడలేదని కమిషన్లకు కక్కుర్తి పడ్డ వ్యక్తిత్వం మీదని మధుకు హితవు పలికారు. కనివిని ఎరుగని రీతిలో మంథని, కాళేశ్వరం పుష్కర ఘాట్ పనులు శరవేగంతో జరుగుతున్నాయని అది చూసి ఓర్వలేక విమర్శించడం తగదన్నారు. మీ ప్రభుత్వ హాయంలో 2018లో ఎస్టీ హాస్టల్, 2021లో ఎస్సీ హాస్టల్ భవనంలో నడిపారని మంత్రి శ్రీధర్ బాబు వాటికి పక్కా భవనాలు నిర్మించడం ఓర్వలేని తనమన్నారు. అనంతరం వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో మేజర్ గ్రామపంచాయతీ గా ఉన్న మంథనిని మున్సిపాలిటీ గా మార్చి ప్రజలపై పన్నుల భారం పెంచారని, నిరుపేదలకు ఉపాధి హామీ పథకం పనులు లేకుండా చేశారని అన్నారు. మంథనిలో నూతనంగా ప్రభుత్వ భవనాలు అలాగే నాలుగు లైన్ల రోడ్లు మంత్రి శ్రీధర్ బాబు దీర్ఘకాలిక అభివృద్ధికి పాటుపడుతుండడాన్ని పుట్ట మధు ఓర్వలేక పోతున్నాడని ఆయన తెలిపారు. గ్రామ పంచాయతీకి మున్సిపాలిటీకి తేడా తెలియకపోవడం ఆయన అవివేగానికి నిదర్శనం అన్నారు. మున్సిపాలిటీకి నూతన భవనం నిర్మించడంపై అవగాహన కలిగి ఉండాలని అనేక డిపార్ట్మెంట్లు మున్సిపాలిటీ కిందికి వస్తే అన్న విషయం తెలుసుకోవాలన్నారు. పాత కోర్టు దగ్గర ప్రాంతాన్ని ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించినందువల్ల మంథనిలో ఉన్న గెస్ట్ హౌస్ ను న్యాయమూర్తుల భవన సముదాయానికి కేటాయించిన విషయాన్ని తెలుసుకోవాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు పెంటరి రాజు, మారుపాక నిహారిక, ఎల్లంకి వంశీధర్, కర్రు లింగయ్య, పార్టీ సీనియర్ నాయకులు లైసెట్టి రాజు, జంబోజు సమ్మయ్య ఎరుకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యాదవుల ఐక్యత, ఆత్మగౌరవానికి ప్రతీక సదర్ ఉత్సవాలు

కరీంనగర్ సర్కస్ గ్రౌండ్‌లో ఘనంగా సదర్ వేడుకలు..
భారీగా తరలివచ్చిన యాదవ సోదరులు



కరీంనగర్ టౌన్, నవంబర్ 24, (జనం సాక్షి)యాదవుల ఐక్యత, ఆత్మగౌరవం, సంస్కృతి సంప్రదాయాలకు సదర్ ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తాయని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా సదర్ ఉత్సవ కమిటీ చైర్మన్ సందబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని సర్కస్ గ్రౌండ్‌లో సదర్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం, సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.తొలుత వేదికపై ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ భగవానుడి విగ్రహానికి కొబ్బరి కాయ కొట్టి, పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యాదవులు శ్రీకృష్ణ భగవానుడి వారసులుగా తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ సదర్ ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. యాదవుల ఐక్యత, ఆత్మగౌరవాన్ని భావితరాలకు చాటిచెప్పేలా ప్రతి సంవత్సరం ఈ వేడుకలను మరింత వైభవంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి పండుగలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.సదర్ ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ చౌక్‌లో ప్రదర్శనలు నిర్వహించి, అనంతరం ప్రధాన వేడుకలను సర్కస్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేశారు. నగరంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, యాదవ సోదరులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొనేలా నగరం నడిబొడ్డున ఈ వేదికను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సదర్ ఉత్సవాలు హైదరాబాద్‌కే పరిమితం కాకుండా కరీంనగర్‌లోనూ ప్రతి సంవత్సరం నిర్వహించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో మంచాల రవీందర్ యాదవ్, సందబోయిన ప్రసాద్ యాదవ్, భాషబోయిన మల్లేష్ యాదవ్, కార్పొరేటర్ సొగాని కొమురయ్య యాదవ్, మాజీ కార్పొరేటర్ ఐలేందర్ యాదవ్, బూస అంజన్న యాదవ్, కన్నెబోయిన ఓదెలు యాదవ్, సంఘవేని మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల ఆరోగ్యంపై దృష్టి సారించండి

టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి



గోదావరిఖని, జనంసాక్షి ;బొగ్గు ఉత్పత్తి పైనే కాకుండా కార్మికుల ఆరోగ్యంపై కూడా దృష్టి సారించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో యూనియన్ కేంద్ర నాయకులు మాదాసి రామమూర్తి నూనె కొమురయ్య పర్లపల్లి రవితో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. సింగరేణి యాజమాన్యం సరఫరా చేస్తున్న నీరు అపరిశుభ్రంగా ఉందని, స్వచ్ఛమైన నీటిని అందించాలని ఆయన పేర్కొన్నారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత మురుగు నీరు, పారిశ్రామిక వ్యర్థాలు నేరుగా గోదావరి నదిలో కలుస్తున్నాయని తెలిపారు. సింగరేణి పంపు హౌస్ పై భాగంలో డ్రైనేజీ నీరు గోదావరి నదిలో కలుస్తుండటం, సింగరేణి గోదావరి నదిలో నిర్మించిన బావులను అనుసంధానం చేస్తూ వేసినటువంటి పైపులైన్లు పాడవడం వలన నీరు ఫిల్టర్ కాకుండానే సరఫరా అవుతున్నదని పేర్కొన్నారు. మూతబడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని నుండి నీటిని సరఫరా చేయడానికి సరైన ప్రణాళిక రూపొందించాలని, కార్మిక వాడల్లో ఏర్పాటు చేసిన ఆర్ వో నీటి ప్లాంట్లను సక్రమంగా నిర్వహించాలని, గోదావరి నదిలో బోర్ హోల్స్ వేసి రాబోవు వేసవి కాలంలో నీటి ఎద్దడిని నివారించాలని సూచించారు. అధికారుల నివాస ప్రాంతాలలో ఏ విధంగానైతే ఫిల్టర్ బెడ్ నిర్మించి, నిర్వహణ చేస్తున్నారో అదే పద్ధతిలో కార్మిక వాడల్లో కూడా చేయాలని డిమాండ్ చేశారు.సంక్షేమానికి వెచ్చించే నిధులను ఖర్చుగా భావించవద్దు, ఇది మంచిది కాదని పేర్కొన్నారు. కార్మికులు ఆరోగ్యంగా ఉంటే నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యం ఎంత పెద్దదైన అవలీలగా సాధించవచ్చునని పేర్కొన్నారు. పరిశుభ్రమైన, స్వచ్ఛమైన నీటి కోసం బుధవారం అన్ని బొగ్గు గనులపై నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని, అధికారులకు వినతి పత్రాలు అందిస్తామని వెల్లడించారు. గురువారం రామగుండం రీజియన్ లోని మూడు డివిజన్ల జనరల్ మేనేజర్లకు వినతి పత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు.యాజమాన్యం తగు రీతిలో స్పందించకుండా నాన్చివేత ధోరణి ప్రదర్శిస్తే, తీవ్రమైన ప్రత్యక్ష పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో జాహిద్ పాషా, రవీందర్ రెడ్డి, ఐ.సత్యనారాయణ, వాసర్ల జోసెఫ్, జనగామ మల్లేష్, రెహమాన్, రాజ్ కుమార్, కళాధర్ రెడ్డి, శ్రీనివాస్, నాంపల్లి, మహేందర్, ప్రదీప్, సతీష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వానికి రైతుల ఉసురు తలిగే రోజులు దగ్గరపడ్డాయి

ఎస్ కే యం జిల్లా కన్వీనర్ వేల్పూర్ భూమయ్య



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 24 జనం సాక్షి:కేంద్రంలోని మోదీ నాయకత్వంలోని ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రభుత్వానికి రైతుల ఉసురు తగిలే రోజులు దగ్గరపడ్డాయని జిల్లా ఎస్ కే యం కన్వీనర్ వేల్పూర్ భూమయ్య అన్నారు.మధ్యప్రదేశ్లోని మందసౌర లో బిజెపి ప్రభుత్వం మద్దతు ధరలు అడిగిన రైతులపై కాల్పులు జరిపి ఆరుగురి ప్రాణాలు బలి కొన్నారని వరన్నారు.బిజెపి ప్రభుత్వం ఢిల్లీ ప్రాంతంలో కొనసాగిన రైతు ఉద్యమానికి క్షమాపణ చెప్పి రైతు డిమాండ్లను నెరవేర్చేందుకు ప్రధాని హోదాలో లిఖితపూర్వకంగ ఇచ్చిన హామీని అమలు చెయ్యడం లేదని.రైతుల్ని మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి నిరసనగా ఎస్ కే యం ఆధ్వర్యంలో ఈ నెల 26న దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని భూమయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద ఈ నెల 26న జరిగే నిరసన కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.ఎన్ఆర్ భవన్ లో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయ రెడ్డితో కలిసి ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో భూమయ్య మాట్లాడినారు. 2022 నాటికి రైతులకు రెట్టింపు ఆదాయం తేవడమే మా విధానమని ఊదరగొట్టిన మోదీని ఎంజూ మద్దతు ధరల గ్యారంటీ చట్టాన్ని పార్లమెంట్ చట్టం తీసుకురాలేకపోయారని, రైతు ఉద్యమం లో మరణించిన రైతు కుటుంబాలకు ఇస్తానన్న నష్టపరిహారం ఇవ్వలేదని విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకుంటానని చెప్పి పైగా దానిని ఆమోదింప చేసుకుని స్మార్ట్ మీటర్ పేరుతో రైతు బోరు వద్ద మీటర్లు పెట్టి కరెంటు చార్జీలు పెంచుతున్నారని వారన్నారు. రైతుల రుణాలు మాఫీ చేయాలని ఉపాధి హామీలో 200 రోజులు పనులు కల్పించి 700 రూపాయల కూలి ఇవ్వాలని వారన్నారు. రైతులను తమ భూములనుంచి బేద కాల్ చేసి ఆ భూములను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పి అదాని అంబానీల ఆస్తులు పెంచి వారి సేవలో తరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలని రైతులను భూమయ్య కోరారు. రైతు వెతిరేక విధానాలను చేపడుతున్న కేంద్ర ప్రభుత్వ చర్యలను నిరసించేందుకుగాను రైతులకు ఇచ్చిన హామీలను ఇప్పటికైనా అమలు జరిపి రైతాంగాన్ని, వ్యవసాయ రంగన్ని కాపాడుకునే కార్యక్రమాలలో భాగంగా ఈ నెల 26న నిర్వహించే నిరసన కార్యక్రమంలో రైతులు పాల్గొనాలని భూమయ్య కోరారు. ఇంకా ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి డి సాయ రెడ్డి,జె పి గంగాధర్,శ్రీనివాస్ రెడ్డి

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవు

గంభీరావుపేట పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



గంభీరావుపేట, నవంబర్ 24 (జనం సాక్షి):విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పోలీస్ సిబ్బందిని హెచ్చరించారు. మంగళవారం గంభీరావుపేట పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిసరాలు, నిర్వహణ రికార్డులు, వివిధ విభాగాల పనితీరు, సిబ్బంది విధుల నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. వివిధ సమస్యలతో పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి అవగాహన కలిగి ఉండటంతో పాటు పోలీస్ శాఖకు సంబంధించిన వెబ్ అప్లికేషన్లను సమర్థవంతంగా వినియోగించు కోవాలని తెలిపారు.అలాగే స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచాలని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ తనిఖీలో డీఎస్పీ నాగేంద్రచారి, ఎస్సై బాలరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మంథని నియోజకవర్గంలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన



మంథని, నవంబర్ 24, (జనంసాక్షి) : రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బుధవారం మంథని నియోజకవర్గంలో పర్యటించనున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి, లబ్ధిదారులకు సంక్షేమ పథకాల చెక్కులను పంపిణీ చేయనున్నారు. ఉదయం 9 గంటలకు మంథని మున్సిపాలిటీ పరిధిలోని సత్యసాయి టెంపుల్ వద్ద సీఎస్ఆర్ నిధులు రూ.15 లక్షలతో పునరుద్ధరించిన నూతన ప్రభుత్వ సంగీత కళాశాలను ప్రారంభించనున్నారు. అనంతరం ఉదయం 9.30 గంటలకు మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద రూ.45 కోట్లతో నిర్మించనున్న నూతన అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ) నిర్మాణానికి శంకుస్థాపన, భూమి పూజ చేయనున్నారు. ఉదయం 10 గంటలకు మంథని గంగాపురి ఆర్.ఆర్. గార్డెన్స్‌లో జరిగే కార్యక్రమంలో మంథని మున్సిపాలిటీతో పాటు మంథని, రామగిరి, ముత్తారం, కమాన్‌పూర్, పాలకుర్తి మండలాల్లోని అన్ని గ్రామాలకు ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన 2,464 చేయూత పెన్షన్లు, 200 కల్యాణ లక్ష్మి చెక్కులు, 117 సీఎం ఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేయనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు మహాదేవపూర్‌లో రూ.65 లక్షలతో నిర్మించిన నూతన తహసీల్దార్ కార్యాలయాన్ని, మధ్యాహ్నం 2.30 గంటలకు నూతన అగ్నిమాపక కార్యాలయాన్ని (ఫైర్ స్టేషన్) ప్రారంభించనున్నారు. సాయంత్రం 4 గంట లకు కాటారం బీఎల్ఎం గార్డెన్స్‌లో జరిగే కార్యక్రమంలో కాటారం, మహా దేవపూర్, మహా ముత్తారం, మల్హర్ రావు, పలిమెల మండలాలకు చెంది న 2,204 మంది చేయూత పెన్షన్ లబ్ధిదారులకు, 73 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయనున్నారు.

బస్టాండ్, మూత్రశాలలు లేక ప్రయాణికుల ఇబ్బందులు



మంథని, నవంబర్ 24 (జనంసాక్షి) : మంథని నియోజకవర్గంలోని మంథని నుండి పెద్దపల్లి వెళ్లే దారిలో ఉన్న పలు గ్రామాల్లో బస్టాండ్ సౌకర్యాలు, మూత్రశాలలు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బహుజన్ సమాజ్ పార్టీ మంథని అసెంబ్లీ అధ్యక్షులు జనగామ రవికుమార్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. బేగంపేట్, సెంటనరీ కాలనీలో మూత్రశాలలు లేక మహిళలు చాలా ఇబ్బందికి గురవుతున్నారని తెలిపారు. కల్వచర్ల, కమాన్‌పూర్, గుండారం గ్రామాల్లో బస్సుల కోసం వేచి చూస్తున్న సమయంలో మూత్రశాలలు లేక మహిళలు, పిల్లలు, కాలేజీలు, స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ముఖ్యంగా కల్వచర్ల గ్రామంలో బస్టాండ్ లేక ఎండకు ఎండుతూ, వానకు నానుతూ ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. బేగంపేట్ ఎక్స్ రోడ్డులో అనేక గ్రామాల నుండి వచ్చే ప్రజల రద్దీ ఎక్కువగా ఉంటుందని, దూర ప్రయాణాలు చేసి వచ్చే వారికి మూత్రశాలలు తప్పనిసరని అన్నా రు. వెంటనే ఈ గ్రామాల్లో బస్టా ండ్‌లు నిర్మించి, మూత్రశాలలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను, ఆర్ అండ్ బీ అధి కారులను కోరారు. ఈ సమస్యపై నియోజ కవర్గ ఎమ్మెల్యే, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చొరవ చూపించాలని విజ్ఞప్తి చేశారు.

ఉషు పోటీల్లో గంభీరావుపేట విద్యార్థుల పతకాల పంట

ఏడు బంగారు పతకాలతో సత్తాచాటిన క్రీడాకారులు



గంభీరావుపేట, నవంబర్ 24 జనం సాక్షి: ఉమ్మడి జిల్లా అండర్-19 ఎస్‌జీఎఫ్ ఉషు క్రీడా పోటీల్లో గంభీరావుపేట మండల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. శనివారం కరీంనగర్‌లోని రీజినల్ స్పోర్ట్స్ పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి ఉషు ఎంపిక పోటీల్లో కేజీబీవీ, టీజీఎంఎస్ దమ్మన్నపేట కళాశాలలకు చెందిన క్రీడాకారులు పాల్గొని ఏడు బంగారు పతకాలు సాధించారు.కోచ్ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం 45 కేజీల విభాగంలో అనూష, 48 కేజీల విభాగంలో దీపిక, 56 కేజీల విభాగంలో భవాని, 60 కేజీల విభాగంలో వైష్ణవి, 65 కేజీల విభాగంలో సంజన, 70 కేజీల విభాగంలో అఖిలాండేశ్వరి, 75 కేజీల విభాగంలో శిరీష బంగారు పతకాలు సాధించి ప్రతిభ చాటారు.విజేతలను డీవైఎస్ఓ అజ్మీరా రాందాస్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రవీందర్, గంభీరావుపేట మండల కన్వీనర్ భాను, వివిధ పాఠశాలల పీడీలు, కేజీబీవీ ప్రత్యేక అధికారి వసంత, మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత, ఉపాధ్యాయ బృందాలు అభినందించారు. విద్యార్థులు మండలానికి గర్వకారణంగా నిలిచారని ప్రశంసించారు.

తెలంగాణ రక్షణ సేనలో యువకులు చేరిక



గంగాధర నవంబర్ 24 (జనంసాక్షి):మండలంలోని ఉప్పరమల్యాల గ్రామానికి చెందిన 30 మంది యువకులు తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరగా ఆ పార్టీ చొప్పదండి నియోజకవర్గ బాధ్యులు మ్యాక వినోద్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు ప్రజా సంక్షేమ లక్ష్యాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరినట్లు వారు తెలిపారు.పార్టీలో చేరిన వారిలో ద్యావ సాయి,బందరకంటి బాబు,చిలుముల రఘు,దోమకొండ ప్రదీప్,లంకదాసరి రాకేష్, లంకదాసరి వేణు,ద్యావ వెంకటేష్,దాసరి అంజయ్య,లంకదాసరి శ్రీనివాస్,బందరకంటి దుర్గయ్య,దాసరి వేణు, లంకదాసరి అజయ్,లంకదాసరి సాగర్,మ్యాక విజయ్, సుంకేపాక రమేష్,అలవాల హరీష్,నామపూర్ పవన్, దోమకొండ మల్లయ్య,ద్యావ పవన్,రాఘవేంద్ర తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా మ్యాక.వినోద్ మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలో పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు రానున్న రోజుల్లో మరింత మంది యువత తెలంగాణ రక్షణ సేనలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని పార్టీ బలోపేతానికి యువత భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు.

విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర విద్యా మహాసభలు దోహదపడాలి

ప్రచార పత్రం విడుదల చేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 24(జ నం సాక్షి)సంగారెడ్డి పట్టణంలోని క్లాసిక్ గార్డెన్స్‌లో ఈ నెలలో నిర్వహించనున్న ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం తెలంగాణ రాష్ట్ర 4వ రాష్ట్ర విద్యా మహాసభల ప్రచార పత్రాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, సామాజిక న్యాయం సాధనకు దోహద పడాలని ఆకాంక్షిం చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, సంఘం నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా సభలను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షు డు కొంగల వెంకట్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్ నాయ క్, సంగయ్య, జిల్లా బాధ్యులు ఎసు రత్నం, రెవల్లి శ్రీని, సాయి, మౌర్య వాసు, రాజన్న, ఎర్ర లింగం, పొన్నగంటి నారాయణ,జైపాల్, డీకే స్వామి పాల్గొన్నారు.

ముస్త్యాలలో మంచినీటి సమస్యకు పరిష్కారం



రామగిరి, నవంబర్ 24 (జనం సాక్షి) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలోని రాంనగర్, యాదవ నగర్‌లలో మంచినీటి సమస్య తొలగించేందుకు గ్రామ సర్పంచ్ సుంకర మహేష్ నూతన ంగా రెండు బోర్ మోటార్లను కొనుగోలు చేసి బిగించారు. దీంతో ఆయా వాడల్లో చాలా కాలంగా ఉన్న మంచినీటి సమస్య తీరిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా బోర్ మోటార్లు చెడిపోవడంతో మహిళలు నీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడుతుండేవారు. సర్పంచ్ చొరవతో నూతన మోటా ర్లు బిగించడంతో ఇప్పుడు రెండు వాడలకు క్రమం తప్పకుండా మంచి నీరు అందుతోందని తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించిన సర్ప ంచ్ సుంకరి మహేష్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు డీఎస్పీ, సీఐలకు ఆహ్వానం



ఇల్లంతకుంట, నవంబర్ 24 (జనంసాక్షి): ఈ నెల 26న ఇల్లంతకుంట మండల కేంద్రంలో మండల అభివృద్ధి ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు హాజరుకావాలని కోరుతూ సిరిసిల్ల డీఎస్పీ కత్తురోజు నాగేంద్ర చారి, సీఐ నాగేశ్వర్ రావులను ఐక్య వేదిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ సందర్భంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి ఐక్య వేదిక అధ్యక్షులు సావన పెల్లి రాకేష్, ఐక్య వేదిక అధికార ప్రతినిధి ఏనుగుల లింగన్న, ఉపాధ్యక్షులు బత్తిని భూమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కమాన్ పూర్ మాజీ సర్పంచ్ ఇనగంటి చక్రధర్ రావు కన్నుమూత



కమాన్ పూర్, నవంబర్ 24, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఇనగంటి చక్రధర్ రావు (94) సోమవారం రాత్రి వృద్ధప్యంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో కన్నుమూశారు. చక్రధర్ రావు 1959 నుంచి 1970 వరకు 11 సంవత్సరాలు కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ గా ప్రజలకు విశేష సేవలు అందించారు. బుధవారం ఉదయం తెల్లవారుజామున 5 గంటల నుంచి దర్శకుల సందర్శనార్థం కమాన్ పూర్ లోని వారి నివాసం వద్ద ఉంచనున్నారు. అనంతరం వారి పార్థివ దేహాన్ని 10.00 గంటలకు అంత్యక్రియలను నిర్వహించనున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు. మాజీ సర్పంచ్ చక్రధర్ రావు మృతి పట్ల ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు పలు పార్టీల రాజకీయ నాయకులు అన్ని వర్గాల ప్రజలు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ దిగ్భ్రాంతి కుటుంబానికి అండగా



ముస్తాబాద్ నవంబర్ 24 (జనం సాక్షి)ఎర్రవెల్లి నివాసం లో అటెండర్ గా పనిచేస్తున్న మణికుమార్ అకాల మృతి పట్ల తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దిగ్భ్రాంతి కుటుంబానికి అండగా ఉంటామని హామీ దగ్గరుండి అంత్యక్రియలు చూసుకోవాలని తన వ్యక్తిగత సిబ్బందికి సూచించిన కేసిఆర్ మధ్యాహ్నం 3 గంటలకు బందనకల్ లో జరిగే అంత్యక్రియల్లో పాల్గొననున్న మాజీ ఎంపీ జోగినిపల్లి సంతోష్ కుమార్, వ్యక్తిగత సిబ్బంది.

సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తూ శాస్త్రీయ పద్ధతిలో భూముల రీసర్వే ప్రక్రియ

కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 24 జనం సాక్షి: భూ వివాదాలను శాశ్వతంగా పరిష్కరించాలనే సదాశయంతో స్వతంత్ర భారతదేశంలోనే తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం భూముల రీసర్వే ప్రక్రియను నిర్వహిస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ శాస్త్రీయ పద్ధతిలో పూర్తి పారదర్శకంగా ఈ ప్రక్రియ కొనసాగుతోందని స్పష్టం చేశారు.సెలవు దినం అయినప్పటికీ కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం నవీపేట మండలం అనంతగిరి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ రాజాగౌడ్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీసర్వే పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూముల హద్దులను నిర్ధారించడం, భూ విస్తీర్ణాన్ని కొలవడం, రెవెన్యూ రికార్డులతో వివరాలను సరిపోల్చడం తదితర ప్రక్రియలను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ప్రతి భూమికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, భూ యజమానుల వివరాలు, సర్వే నంబర్లు, భూమి విస్తీర్ణం, హద్దులు తదితర అంశాల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితత్వంతో వివరాలు నమోదు చేయాలని, ఒక్క అంగుళం స్థలం కూడా వదిలిపెట్టకుండా రీ సర్వే జరపాలని అధికారులకు సూచించారు. భూ యజమానులకు ముందస్తు సమాచారం అందిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేయాలని, భూముల హద్దులు, విస్తీర్ణంపై వారికి ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, రీసర్వే పూర్తయిన అనంతరం భూ రికార్డులు మరింత కచ్చితత్వంతో అందుబాటులోకి వస్తాయని, భవిష్యత్‌లో భూ వివాదాలను తగ్గించేందుకు ఇది దోహదపడుతుందని కలెక్టర్ సూచించారు. రీ సర్వే జరిపిన మీదట భూ హద్దులు, సమగ్ర వివరాలతో కూడిన మ్యాప్ తో ఆధార్ తరహాలో భూధార్ నెంబర్లను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రీ సర్వే ప్రక్రియకు రైతులు, భూ యజమానులు సహకరించాలని సూచించారు .కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, తహసీల్దార్ వెంకటరమణ, స్థానిక సర్పంచ్ సుమలత, సంబంధిత రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు ఉన్నారు.

ఆగమ శాస్త్రాలకు అనుగుణంగా రాజన్న ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలి

ఆలయ పునరుద్ధరణ పనులపై బీజేపీ ఆధ్వర్యంలో నేడు నిరసన దీక్ష

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 24 (జనంసాక్షి) వేములవాడ రాజన్న ఆలయం ఆగమ శాస్త్రాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని,ఆలయ పునరుద్ధరణ పనులపై బీజేపీ ఆధ్వర్యంలో నేడు నిరసన దీక్ష నిర్వహిస్తున్నట్లు భాజపా పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవమని,ఎంతో ప్రాచీనమైన చరిత్ర,విశిష్టమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యత,అద్భుతమైన శిల్పకళా వైభవం కలిగిన ఈ ఆలయానికి దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఆలయ పునరుద్ధరణ పనులు ప్రారంభమై సంవత్సరం అవుతున్నప్పటికీ ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతి,ఆలయ ప్రాచీన చరిత్రకు సంబంధించిన అంశాలు,తొలగించిన నిర్మా ణాలు, ప్రస్తుతం కొనసాగుతున్న పనులు, భవిష్యత్తులో చేపట్టబోయే నిర్మాణాల వివరాలపై దేవాదాయ శాఖ స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.ఆలయ అభివృద్ధి, పునర్నిర్మాణ పనులు ఆగమ శాస్త్ర సంప్రదాయాలకు అనుగుణంగా జరుగుతున్నాయా లేదా అనే అంశాలపై సమగ్ర వివరణ ఇవ్వాలని,ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ఎలాంటి విఘాతం కలగకుండా పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ వేములవాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నేడు రాజన్న ఆలయం ముందునిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంద న్నారు.ఈ నిరసన కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర,జిల్లా పదాధికారులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, మోర్చాల జిల్లా పదాధికారులు, వివిధ మండలాల అధ్యక్షు లు, మండల పదాధికారులు, బీజేపీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతి నిధులు, పార్టీ కార్యకర్తలు,రాజన్న భక్తులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నిరసన దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

తెలంగాణ ఆగ్రిగోల్డ్ బాధితుల సంఘం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 24 జనం సాక్షి:ఈరోజు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తెలంగాణ ఆగ్రిగోల్డ్ బాధితుల సంఘం సమావేశం సిపిఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. అగ్రి గోల్డ్ బాధితుల రాష్ట్ర అధ్యక్షులు పశ్య పద్మ మాట్లాడుతూ సిపిఐ కార్యాలయానికి విచ్చేసిన ఆగ్రిగోల్డ్ బాధితులతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవడం జరిగిందని రావాల్సిన సొమ్మును తిరిగి ఇప్పించేందుకు భవిష్యత్తులో చేపట్టాల్సిన పోరాటాలు, ఉద్యమాలపై విస్తృతంగా చర్చించడం జరిగిందన్నారు.తెలంగాణ ఆగ్రిగోల్డ్ బాధితుల సంఘం ఏర్పడిన నాటి నుంచి బాధితుల పక్షాన నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తూ వారి హక్కుల సాధన కోసం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఏఐకేఎస్ జాతీయ నేత పువ్వాడ నాగేశ్వరరావు గార్ల నేతృత్వంలో కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమానికి సిపిఐ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ పాల్గొని మాట్లాడడం జరిగింది.ఈ సందర్భంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.నూతన జిల్లా కమిటీ వివరాలు జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు కంజర.భూమయ్య అధ్యక్షులు: పి. గోపి,ప్రధాన కార్యదర్శి: మొయిన్ ఉద్దీన్,ఉపాధ్యక్షులు,జి. గంగాధర్,వి. దీపక్,ఎం. ప్రవీణ్ కార్యదర్శులు,సయ్యద్ ఫిరోజ్ అలీ,గజుల గంగాధర్, ప్రదీప్ కుమార్,ఎం. గంగాధర్,కోశాధికారి యాదగిరి ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని, బాధితులందరినీ సంఘటితం చేసి వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు.బాధితులందరూ ఐక్యంగా ఉండి సంఘాన్ని బలోపేతం చేయాలని, తమ హక్కుల సాధన కోసం ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 25 నుండి దఫ దఫాలుగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగే విచారణకు నిజామాబాద్ ఉమ్మడి జిల్లా అగ్రి గోల్డ్ బాధితులు తమ వద్ద ఉన్న బాండ్ స్లిప్పులు తీసుకొని విచారణకు రావాలని కోరారు.

పాడే మోసి మణిదీప్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న సంతోష్ కుమార్



ముస్తాబాద్ నవంబరు 24 (జనం సాక్షి)ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో అటెండర్ గా పనిచేస్తున్న ముస్తాబాద్ మండలం బండనకల్ కి చెందిన మణిదీప్ కుమార్ నిన్న బందనకల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా, స్వగ్రామంలో జరిగిన అంత్యక్రియల్లో మాజీ ఎంపీ జోగినిపల్లి సంతోష్ కుమార్ తో పాటు కేసిఆర్ గారి వ్యక్తిగత సిబ్బంది పాల్గొన్నారు.మణికుమార్ మరణవార్త వినగానే స్పందించిన కేసిఆర్ అన్ని దగ్గరుండి చూసుకోవాలని సంతోష్ కుమార్ ని ఆదేశించారు.కేసిఆర్ గారి ఆదేశాల మేరకు బందనకల్ కి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చారు. పాడే మోసి మణిదీప్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.మణిదీప్ కుటుంబాన్ని కేసిఆర్ గారు అన్ని విధాలుగా ఆదుకుంటారని తెలిపారు. మణిదీప్ కి నాన్న,చెల్లి, నానమ్మ ఉన్నారు. మణిదీప్ చెల్లి చదువుతో పాటు పెళ్లి బాధ్యతలు కేసిఆర్ గారు తీసుకుంటారని చెప్పారు. నాన్న, నాన్నమ్మ ఆరోగ్య బాగోగులు కూడా కేసిఆర్ గారు చూసుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల అధ్యక్షుడు తోట ఆగయ్య, కేటీఆర్ పిఏ మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు, కేసిఆర్ గారి వ్యక్తిగత సిబ్బంది, బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు, రాసమడుగు సంతోష్ రావు, పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి, గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ వివిధ గ్రామాల సర్పంచులు,పాల్గొన్నారు.

సిద్ధులగుట్టపై సినిమా సందడి

'బుల్లెట్ రెడ్డి' చిత్రీకరణతో ఆర్మూర్‌కు సినీ కళ



ఆర్మూర్,నవంబర్ 24(జనంసాక్షి):ఆర్మూర్ పట్టణంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం సిద్ధులగుట్టపై మంగళవారం ' బుల్లెట్ రెడ్డి'సినిమా షూటింగ్ సందడి నెలకొంది.ప్రకృతి రమణీయతకు,ఆధ్యాత్మిక విలువలకు నిలయమైన సిద్ధుల గుట్టను చిత్రీకరణకు ఎంపిక చేయడంతో స్థానికులు ఆసక్తిగా తిలకించా రు.సినిమా షూటింగ్ కు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అంకాపూర్ లోని వారి సగృహాన్ని చిత్రీకరణకు అంగీకరించడం మరో విశేషం.కార్తీక పౌర్ణమి పర్వ దినం సందర్భంగా ఈ పవిత్ర క్షేత్రంలో సినిమా షూటింగ్ నిర్వహించడం ఎం తో ఆనందంగా ఉందని చిత్ర హీరో,దర్శకుడు ఆదినారాయణ రెడ్డి తెలిపా రు.ఈ సందర్భంగా అంకాపూర్ సర్పంచ్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆర్మూర్ ప్రాంతంలో సినిమా చిత్రీకరణలకు అనువైన ప్రకృతి అందాలు, పర్యాటక ప్రదేశాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా సిద్ధులగుట్ట ఆధ్యాత్మిక వాతావరణం, పచ్చని ప్రకృతి అందాలు సినీ చిత్రీకరణలకు ఎంతో అనుకూలంగా ఉంటాయని పేర్కొన్నారు. ఇలాంటి ప్రాంతాల్లో మరిన్ని సినిమాల చిత్రీకరణలు జరిగితే ఆర్మూర్ ప్రాంతానికి రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు.సిద్ధులగుట్టపై చిత్రీకరణ జరుపుకుంటు న్న'బుల్లెట్ రెడ్డి సినిమా ఘన విజయం సాధించాలని నవనాథ సిద్దేశ్వరుడి ఆశీర్వాదం ఉండాలని దేవేందర్ రెడ్డి తెలిపారు.సినిమా షూటింగ్‌ల ద్వారా ఆర్మూర్ ప్రాంతంలోని ప్రత్యేకతలు,పర్యాటక ప్రదేశాలు, ప్రకృతి అందాలు ప్రజలకు మరింత చేరువవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.కొడాలి రోహి ణి నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో ఆదినారాయణ రెడ్డి హీరోగా నటి స్తూ దర్శకత్వం వహిస్తున్నారు. హీరోయిన్లుగా పావని,మేఘ,హానిక నటిస్తుం డగా, కెమెరామెన్‌గా శంకర్ దేవ్ వ్యవహరిస్తున్నారు.ముఖ్య పాత్రల్లో నాని బాబు,శృతి తదితరులు నటిస్తున్నారు.ఈ సందర్భంగా అంకాపూర్ సర్పంచ్ దేవేందర్ రెడ్డి, సిద్ధులగుట్ట ఆలయ కమిటీ చైర్మన్ జిమ్మి రవి తదితరులు చిత్ర బృందాన్ని అభినందించి సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

బండి సంజయ్ రాజకీయాలు మానేసి సినిమాల్లో నటిస్తే బాగుంటుంది

కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్



కరీంనగర్ బ్యూరో, నవంబర్ 24 (జనంసాక్షి) :బండి సంజయ్ నటన చూసి సినీ నటులు కమలహాసన్, రజనీకాంత్ భయపడుతున్నారని, సంజయ్ రాజ కీయాలు మానేసి సినిమాల్లో నటించాలని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ అన్నారు.నగరంలోని హోటల్లో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, స్థానిక నాయకులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజన్ కుమార్ మాట్లాడుతూ... సోమవా రం రోజు నగరంలో జరిగినటువంటి ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్ర పేరున కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడిన మాటలు చూస్తే బండి సంజయ్ రాజకీయాలకు వచ్చే ముందు సినిమాల లోకి పోతే బాగుండు అనిపించింది. యాత్ర ఉద్దేశమే ఏంటిది, పాదయాత్ర ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నటువ ంటి ప్రభుత్వంలో ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వంలోని భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ వాళ్లే ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారు. నేడు దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని ఇండియా కూటమి కాంగ్రెస్ ధర్నాలు రాస్తారో కులు ర్యాలీలు చేస్తుంటే వీళ్లు అధికారంలో ఉండి దొంగే బజార్ల నిలబడి దొంగా, దొంగా అన్నట్టు వాళ్ల డ్రామా చేస్తున్నారని అన్నారు. 12 సంవత్స రాల నుండి ఈ భారతదేశాన్ని పరిపాలిస్తుంది మీరే కదా? రెండున్నర సంవ త్సరాలుగా కేంద్ర మంత్రి కదా? హోంశాఖా మరి ఏం చేస్తుండు? ఈ దేశం లోకి ఇతర దేశాల్లోళ్లు ప్రవేశిస్తున్నారంటే బంగ్లాదేశ్ వారు, పాకిస్తాన్ వాళ్లు వచ్చిండ్రు అంటున్నారు. గతంలో ఉన్న పార్లమెంట్ సభ్యులు ఈ కరీంనగర్ నియోజకవర్గానికి ఏం చేసిండ్రు అనేది మీరు పార్లమెంట్ సభ్యులుగా రెండో పర్యాయం అయినాక ఏం చేసిండ్రు అనేది చెప్పాలని అన్నారు. కరీంనగర్ ప్రజలని రెచ్చగొట్టి మళ్లీ ఎలక్షన్లు వస్తున్నాయని ఈ డ్రామాలు ఏంది అని అడుగుతున్న, ముఖ్యమంత్రి ప్రజాపాలన సంక్షేమాలు తీసుకొని వస్తుంటే కళ్ళుండి చూడలేని కబోదులా మీరు? చెవులుండి వినలేని మీరు మూగ మనుషుల ? నాకు అర్థమైతలేదు. ఈ దేశాన్ని, ఈ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పాల నలో ఏ విధంగా ముందుకు తీసుకుపోయారో ఇయ్యాల యావత్ భారత దేశంలో ఉన్న ప్రజలందరికీ తెలుసు, ఓటు చోరీ జరిగిందని దాని మీదనే కదా రాహుల్ గాంధీ ఎస్ఐఆర్ పై 4 సంవత్సరాలకు ఒకసారి జరిగే ఎస్. ఐ.ఆర్ ప్రక్రియ జరుగుతున్నది. పన్నెండు సంవత్సరాల క్రితం జరిగింది. కానీ ఎన్నడూ నిజమైన ఓటర్లను తీసేయలే. ఈ సమావేశంలో నాయకులు ఇక్రమ్ సికిందర్, కాంతాల జగన్ రెడ్డి, పర్వత మల్లేశం, సర్రిల్ల ప్రసాద్, మడుపు మోహన్, శ్రావణ్, నాయక్, పాడిశెట్టి భూమయ్య, భాస్కర్ నాయక్, చాద గొండ బుచ్చిరెడ్డి, అహమ్మద్ అలీ, ఫహద్, ఇమ్రాన్, వీర దేవేందర్, పెంట శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

దీక్షా దివస్ తెలంగాణ ఆత్మగౌరవ పోరాటానికి ప్రతీక

బోయినపల్లి వినోద్ కుమార్, డాక్టర్ రసమయి బాలకిషన్



ఇల్లంతకుంట, నవంబర్ 24 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమ చరిత్రలో చెరగని ముద్ర వేసిందని కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు.మంగళవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహి ంచిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2009 నవంబర్ 29న కేసీఆర్ ప్రారంభించిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని కీలక మలుపు తిప్పిందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను దేశవ్యాప్తంగా చాటి చెప్పిన ఆ దీక్ష రాష్ట్ర సాధన ఉద్యమానికి కొత్త ఊపునిచ్చిందని పేర్కొన్నా రు.తెలంగాణ రాష్ట్రం ఎవరో ఇచ్చిన భిక్ష కాదని, వేలాది మంది అమరవీరుల త్యాగాలు, లక్షలాది మంది ఉద్యమకారుల పోరాట ఫలితమని అన్నారు. నీళు ్ల, నిధులు, నియామకాలలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఎదిరించి స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా సాగిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రైతు భరోసా, యువతకు ఉద్యోగాలు, సాగునీటి ప్రాజెక్టులపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి భంగం కలిగించే విధానాలను ప్రశ్నిం చడమే నిజమైన ఉద్యమ వారసత్వమని పేర్కొన్నారు.ఈ నెల 29న మాన కొండూర్ నియోజకవర్గంలోని అల్గునూరులో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్న దీక్షా దివస్ మహా బహిరంగ సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ సభకు పార్టీ శ్రేణులు, తెలంగాణ ఉద్యమకారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, కరీంనగర్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, మండల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎ స్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వామివారిని దర్శించుకున్న ఆర్డీవో



సిరిసిల్ల టౌన్ నవంబర్ 24 (జనం సాక్షి)కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగళ వారం సిరిసిల్ల పట్టణంలోని శ్రీ విశ్వనాథ స్వామి దేవస్థానంలో దీపారాధన తో పాటు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో డి. శ్రీధర్ బాబు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివా రికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయానికి వచ్చిన ఆర్డీవో కుటుంబానికి ఆలయ ఈవో జగదీశ్వర్, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం తీర్థప్రసాదాలు అందించి. ఆర్డీవో కుటుంబానికి అర్చకు లు వేదమంత్రోచ్ఛరణలతో ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమ ంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ ఈవో జగదీశ్వర్ తది తరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలకు బలైన యువకుడు

బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యుల డిమాండ్



గంభీరావుపేట, నవంబర్ 24 జనం సాక్షి:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపే ట మండలం మల్లారెడ్డిపేట గ్రామ శివారులో విషాద ఘటన చోటుచేసు కుంది. వరి నారుమడి చుట్టూ ఏర్పాటు చేసిన విద్యుత్ తీగల కారణంగా షాక్ తగిలి బండలింగంపల్లి గ్రామానికి చెందిన రేపాక రమేష్ (28) మృతి చెందాడు. నవంబర్ 24న ఉదయం నారుమడి వద్దకు వెళ్లిన రమేష్ విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. పంటను అడవి జంతువుల నుంచి కాపా డేందుకు పొలం చుట్టూ విద్యుత్ తీగలు ఏర్పాటు చేసినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు సంఘటనా స్థలా నికి చేరుకుని మృతదేహాన్ని గుర్తించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మృతుడి అన్న రేపాక దేవరాజు డిమాండ్ చేశారు. మరోవైపు పొలాల వద్ద ప్రమాదకరమైన విద్యుత్ తీగలు ఏర్పాటు చేయవద్దని ఎస్సై బాలరాజు రైతులను హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించి ఇలాంటి ఏర్పాట్లు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

గురువులు చూపిన మార్గం ఎల్లప్పుడూ ఆదర్శనీయం

మేయర్ కూరగాయల ఉమారాణి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 24 జనం సాక్షి:గురువులు చూపిన మా ర్గం ఎల్లప్పుడూ ఆదర్శనీయమని నగర మేయర్ కూరగాయల ఉమారాణి రమే ష్ అన్నారు.మంగళవారంశ్రీ గురు నానక్ దేవ్ జీ 557వ జయంతి వేడుకల్లో పాల్గొని, గాజులపేట గురుద్వారాను దర్శించుకున్నారు. సిక్కు మత వ్యవ స్థాపకులు, ప్రథమ గురువు శ్రీ గురు నానక్ దేవ్ జీ 557వ జన్మదినోత్సవం (గురుపూరబ్) సందర్భంగా నిజామాబాద్ నగర మేయర్ కూరగాయల ఉమారాణి రమేష్ నగరంలోని గాజుపేటలో గల గురుద్వారాను భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.ఈ సందర్భంగా గురుద్వారా కమిటీ సభ్యులు, సిక్కు మత పెద్దలు మేయర్ కి సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు.అనంతరం మేయర్ గురుద్వారాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, సిక్కు సోదరసోద రీమణులకు 557వ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. గురుద్వారా నిర్వాహకులు మేయర్ ని శాలువాతో సత్కరించి,తీర్థప్రసాదాలను అందజేశా రు.ఈ సందర్భంగా మేయర్ కూరగాయల ఉమారాణి రమేష్ మాట్లాడు తూ"సమాజంలో సమానత్వం, సోదరభావం, నిస్వార్థ సేవా దృక్పథాన్ని పెంపొందించడానికి గురువులు చూపిన మార్గం ఎల్లప్పుడూ ఆదర్శనీయం. కులమతాలకు అతీతంగా మానవత్వమే ప్రధానమని చాటిచెప్పిన మహనీ యుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలి." అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,గురుద్వారా ప్రబంధక్ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, సిక్కు మత పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కార్తీక మాసం సందర్భంగా బ్రహ్మసూత్ర శివాలయంలో ప్రత్యేక పూజలు

భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించిన మహిళా భక్తులు



గంభీరావుపేట, నవంబర్ 24, జనంసాక్షి:
గంభీరావుపేట మండల కేంద్రంలోని బ్రహ్మసూత్ర శివాలయంలో కార్తీక మాసం సందర్భంగా శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించి స్వామివారికి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు.శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. భక్తులు వెలిగించిన దీపాల కాంతులతో ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.ఈ కార్యక్రమంలో దేవదాస్ గౌడ్, కల్వకుంట్ల కిషన్ రావు, అర్చకులు శ్వేత రాజు పంతులు, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, సిద్ధి రాములు, శివవంతులు, రమేష్, శ్రీనివాస్‌తో పాటు మహిళా భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రమాదకర ప్రాంతాల పరిశీలన

వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి



కరీంనగర్, క్రైమ్ నవంబర్ 24 (జనంసాక్షి) :
వరంగల్ నుండి గోదావరిఖని వెళ్లే జాతీయ రహదారిపై దుర్శేడ్ రామమ్మ ప్రాంతం మరియు ఇరుకుల్ల గ్రామం వద్ద ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో, ఆయా ప్రమాదకర ప్రాంతాలను కరీంనగర్ రూరల్ ఏసీపీ జి. విజయ్ కుమార్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ. నిరంజన్ రెడ్డి, ఎస్ఐ ఏ. లక్ష్మారెడ్డి సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత ప్రాంతాల్లో అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా బ్యారికేడ్లు, డైవర్షన్ బోర్డులు, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయడంతో పాటు ఇతర రోడ్డు భద్రతా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ముఖ్యమైన ప్రదేశాలను గుర్తించి, అక్కడ అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని కరీంనగర్?వరంగల్ జాతీయ రహదారి నిర్వహణ అధికారికి నివేదిక పంపించడం జరిగింది.

వాహనదారులకు పోలీసుల విజ్ఞప్తి:
వాహనదారులు దుర్శేడ్ గ్రామ ప్రాంతం మరియు ఇరుకుల్ల గ్రామం వద్ద ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండి, రోడ్డు నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ, వాహనాలను నెమ్మదిగా నడపాలి.ముఖ్యంగా రాత్రి సమయాల్లో రోడ్డు పక్కన లారీలు నిలిపే సమయంలో పార్కింగ్ లైట్లు తప్పనిసరిగా వేసుకోవాలి. రహదారిపై ఇతర వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా, వాహనాలను రోడ్డు మార్జిన్‌కు దూరంగా సురక్షిత ప్రదేశంలో నిలిపి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.ప్రజల ప్రాణాల రక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యమని, రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు పోలీసులకు సహకరించి భద్రతా నియమాలు పాటించాలని కరీంనగర్ రూరల్ పోలీసులు కోరుతున్నారు.



యాదగిరిగుట్ట దేవస్థానం నుంచి అంజన్నకు పట్టు వస్త్రాలు

మల్యాల నవంబర్ 24 (జనంసాక్షి)
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టులోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానములో సుమారు 60 సంవత్సరాల అనంతరం నిర్వహిస్తున్న చందనోత్సవ నిజరూప దర్శన కార్యక్రమంలో మంగళవారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నుంచి శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామివారికి పట్టువస్త్రాలు తీసుకురాగా ఆలయ సంప్రదాయాల ప్రకారం దేవస్థాన అధికారులు, అర్చకులు పట్టు వస్త్రాలను పూర్ణకుంభంతో సాదరంగా స్వీకరించి,ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీ స్వామివారికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు,అర్చకులు మరియు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి 51వేల విరాళం అందజేసిన మాజీఎంపీపీ వినీత శ్రీనివాస్ రెడ్డి

కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ సభ్యులు

చిగురుమామిడి నవంబర్ 24 (జనంసాక్షి):



మండలం లోని రేకొండ గ్రామం లోని స్వయంభు శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయ అభివృద్ధి కోసం మాజీ ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి గారు రూ.51,000 (యాభై ఒక్క వేల రూపాయలు) మంగళవారం విరాళంగా అందజేశారు.కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ అభివృద్ధి,భవిష్యత్తు నిర్మాణ పనులకు తన వంతు సహకారంగా ఈ విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వేణు మాట్లాడుతూ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ,ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా మరింత మంది దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొలిపాక వేణు,జనరల్ సెక్రటరీ కాసాని సతీష్,కమిటీ సభ్యులు మామిడి అంజయ్య, పంకెర్ల రాజు, బోయిని సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

29న చలో కరీంనగర్



కతలాపూర్ నవంబర్ 24 (జనం సాక్షి)
కతలపూర్ మండల కేంద్రంలో మంగళవారం రోజు బిఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పి చైర్మన్ తుల ఉమా కథలాపూర్ లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో 2001 సంవత్సరంలో బిఆర్ఎస్ పార్టీని కే సి ఆర్ పెట్టి తెలంగాణ పార్టీ పెట్టి ప్రజల ఆకాంక్ష నెరవేరాలని తెలంగాణ ప్రజలు మా స్వయమపాలన మేము చేసుకోవాలని సంకల్పం తో ఉద్యమం ని ఉధృతం చేస్తున్న సమయంలో సమాఖ్య పాలకులు తెలంగాణ రాకుండా తెలంగాణ కు అనుకూలంగా ఏ రకంగా కూడా స్పందించక పోవడంతో ఎన్ని పోరాటాలు చేసిన అరెస్టులైన ఎన్ని కేసులైన అప్పుడు కెసిఆర్ సచ్చుడో లేదా తెలంగాణ వచ్చుడు అనే నినాదంతో దీక్షకు పునుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. నవంబర్ 29 ప్రజల ఏకం చేసిన నాయకుడిగా కే సి ఆర్ అని తెలియజేసారు.ఈ ఉద్యమంలో భాగస్వాములైనరు ప్రతి ఒక్కరు కూడా ఆ దీక్ష దివాసు మీటింగ్లో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం భారీ బహిరంగ సభకి ముఖ్య అతిథిగా మా ఉద్యమ నాయకుడు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వస్తున్నారు కాబట్టి మీరందరూ కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ముఖ్యంగా కథలాపూర్ మండల పార్టీ కార్యకర్తలు రావలసిందిగా కోరుతున్నాను మొదటినుంచి కూడా ఉద్యమంలో మొదటి వర్షాలో ఉన్నది కథలాపూర్ ఉద్యమ చైతన్యం ఉన్నది ప్రజలు ఉన్నారు కాబట్టి ఇప్పుడు కూడా భారీ గా ఈ నెల 29న కరీంనగర్లో జరిగే భారీ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో కథలాపూర్ మండలం నుంచి కూడా పెద్ద సంఖ్యలో ప్రజలందరూ కదిలి రావాలి ఆ సభను విజయవంతం చేయవలసిందిగా నేను కోరుతున్నాను



దీక్షా దివస్ ను విజయవంతం చేయాలి

మండల ఇన్‌చార్జ్ కిరణ్ కుమార్

గన్నేరువరం, నవంబర్ 24 (జనంసాక్షి):
చలో కరీంనగర్ – దీక్షా దివస్ పోస్టర్ ను బిఆర్ఎస్ పార్టీ మండల ఇన్‌చార్జ్ శ్రీ కిరణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఈనెల 29 ఆదివారం మధ్యాహ్నం 1 గంటలకు అలుగునూర్ లో జరుగుతుందని మండల అధ్యక్షులు గంప వేంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాత సుధాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు మిాసాల ప్రభాకర్,పురుషోత్తం కిషన్ గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సమ్మెట అనిల్, బూర శ్రీనివాస్, ఈదయ్య, మందాల సాగర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుర్నాపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



ఎడపల్లి, నవంబర్ 24 (జనంసాక్షి) :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేసిన ఆర్థిక సహాయ చెక్కులను కుర్నాపల్లి గ్రామంలో మంగళవారం ఐదుగురు లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం రూ.1,75,000/- విలువైన చెక్కులను ఐదుగురు లబ్ధిదారులకు అందజేశారు. ఆపద సమయంలో ఆర్థికంగా అండగా నిలుస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో తోడ్పాటు అందిస్తుందని గ్రామ సర్పంచ్ పరిగే సాయిలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామ స్వామి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొండ్ర సంజయ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎజాజ్, ఎడపల్లి సహకార సంఘం చైర్మన్ గాంధారి హన్మంత్ రెడ్డి, శివాలయ ఆలయ కమిటీ చైర్మన్ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

కథలాపూర్ నవంబర్ 24 (జనం సాక్షి)
కథలాపూర్ మండలం కలికోట గ్రామంలో శ్రీ సత్యనారాయణ స్వామి వారి జాతర మహోత్సవంలో భాగంగా వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొని పూజలు అందుకోవడం జరిగింది. ఎమ్మెల్యే తో కలిగోట గ్రామ సర్పంచ్ రమేష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలిచేల సత్యనారాయణ ఏ ఏం సి చైర్మన్ నారాయణ రెడ్డి, మండలంలోని సీనియర్ నాయకులు సర్పంచులు డైరెక్టర్లు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



శ్రీ సీతారామచంద్ర ఆలయ నిర్మాణానికి రూ 2,16,216 విరాళం

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి దంపతులు అందజేత

భిక్కనూరు నవంబర్ 24 (జనంసాక్షి):
భిక్కనూరు మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో పున:నిర్మాణం చేపడుతున్న శ్రీసీతారామచంద్ర ఆలయ నిర్మాణంకు స్థానికులు మాజీ సర్పంచ్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి శ్యామల దంపతులు ఆలయ నిర్మాణానికి తమవంతు సహాయంగా రూ 2,16,216 విరాళంగా అందజేశారు.విరాళం అందజేసిన దంపతులను ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు మద్ది సూర్యకాంత్ రెడ్డి, సొసైటీ చైర్మన్ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి పలువురు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం నుంచి ప్రతిష్టాపన వరకు వారికృషి,పట్టుదల వేలకట్టలేని విధానంలో దేవాలయ నిర్మాణం కోసం కృషిచేస్తూ దాతల నుండి విరాళాలను సేకరించి సేవలను అందించడంలో ముందుంటూ చైర్మన్ దంపతులు భారీ మొత్తంలో విరాళం అందజేయడం చాలాగొప్ప విషయం అన్నారు.ఆనంతరం దాత చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయానికి సేవ చేయడం విరాళం అందజేయడం ఎన్నో జన్మల పుణ్యఫలం గతజన్మలో రుణాను బంధం ఉంటేనే ఈజన్మలో భగవంతునికి సేవచేసే భాగ్యం కలగడం మా కుటుంబానికి అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మద్ది సూర్యకాంత్ రెడ్డి, సొసైటీ చైర్మన్ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, సర్పంచ్ చేపూరి రాణి రాజు, ఉప సర్పంచ్ గొల్లపల్లి వినోద్ కుమార్ గౌడ్, గ్రామ పెద్దలు తక్కల నర్సారెడ్డి, నాగర్తి భూనీరెడ్డి, సందుగారి రవీందర్ రెడ్డి, పెద్దోళ్ల రాజిరెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



'బిజెపి ఓబీసీ మోర్చా'

కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 24 (జనంసాక్షి) :
భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా నూతన కరీంనగర్ జిల్లా కమిటీ ని మంగళవారం రోజు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ప్రకటించారు. కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు, బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం , ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ సూచన మేరకు నూతన కమిటీని ఏర్పాటుచేసినట్టు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీని ముఖ్యమంత్రి చేయాలని సంకల్పంతో, బీసీల ఐక్యత బిజెపి ఓబీసీ మోర్చా బలోపేతం కోసం, భారతీయ జనతా పార్టీ పటిష్టత కోసం నూతన ఓబిసి జిల్లా కార్యవర్గం పనిచేయాలని ఆకుల రాజేందర్ సూచించారు. బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా
మియ్యపురం లక్ష్మనచారి, వంగల రవిగోపాల్, ఎర్రోజు లక్ష్మన్, జక్కుల శంకర్, నరాల రాజశేఖర్, కొయ్యడ అశోక్ యాదవ్, ప్రధాన కార్యదర్శులుగా కడార్ల రతన్ కుమార్, గర్దాస్ సతీష్, కొక్కర్ల మల్లేష్ యాదవ్, కా ఐటెం నెంబర్దర్శులుగా మచికట్ల మల్లేష్, ముత్యాల రవీందర్ ,బత్తిని మహేష్ ,బత్తిని స్వామి గౌడ్ ,వొడ్నాల చంద్రిక ,
పెరూరి అశ్విని కోశాధికారిగా ఎర్రోజు రఘు , మీడియాసెల్ కన్వీనర్ గా ఇంగ్లె ప్రభాకర్ కో-కన్వీనర్ గా సారంపల్లి రాజు మన్ కీ బాత్ కన్వీనర్ గా కొత్తకొండ దీపక్ ,కో-కన్వీనర్ బండారి శ్రీనివాస్ లాభార్థి ప్రముఖ్ గా అటికం రాంచంద్రం సభ్యులు గా పొనగంటి రవికుమార్ చిందం ఆంజనేయులు ,పండారి కొమురయ్య గౌడ్ నడికూడ కుమార్ ,బాగోజి గంగదారచారి మండల సాయిబాబా యాదవ్ దాసరి రవి ,సమ్మిల్ల విజేందర్, రాపెల్లి శ్రీనివాస్ ,గుర్రం సురేష్ గౌడ్ తదితరులు నియమితులయ్యారు.

దీక్షా దివస్ స్ఫూర్తి సభను విజయవంతం చేయాలని ఇంటింటికి వెళ్లి బాట్టు పెట్టి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర నవంబర్ 24 (జనంసాక్షి):
ఈ నెల 29న నిర్వహించనున్న దీక్షా దివస్ స్ఫూర్తి సభను విజయవంతం చేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించారు. మంగళవారం మండలంలోని కొండన్నపల్లి గ్రామంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.గ్రామ ప్రజలు బిఆర్ఎస్ నాయకులకు ఘనస్వాగతం పలికి కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు గ్రామంలోని ఆడపడుచులకు బొట్టు పెట్టి సభకు ఆహ్వానం పలికారుకాంగ్రెస్ ఇచ్చిన దొంగ హామీలను నమ్మి మోసపోయామని,అనవసరంగా ఇచ్చిన ఉచిత బస్సు ఉచిత విద్యుత్ పథకాలు తమకు ఎందుకు పనికొస్తాయని ప్రశ్నించారు.సరిగ్గా కరెంటే ఇవ్వనప్పుడు ఎన్ని ఉచిత పథకాలు ఇస్తే ఏం ప్రయోజనమని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు మరోవైపు వడ్లు తడిసి పాడవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తమను సావు కారుల పాలు చేసిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మహిళలు దుమ్మెత్తిపోశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉప్పుల గంగాధర్.ఉపసర్పంచ్ నిమ్మనవేణి ప్రభాకర్. మరియు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కన్నుల పండువగా రథోత్సవం గోవింద నామస్మరణతో మార్మోగిన నింబా చలం

ఖీంగల్ నవంబర్ 24 జనంసాక్షి:
ఖీంగల్ మండలంలోని లింబాద్రి గుట్టపై శ్రీ లక్మీ నృసింహుని కార్తీక మాస బ్రహ్మోత్సవాల్లో భాగంగా కార్తీక పౌర్ణమి మంగళవారం నాడు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవం కన్నుల పండుగా సాగింది. వేలాది మంది భక్తుల గోవింద నామస్మరణతో శ్రీ నింబాచల క్షేత్రం పులకించిపోయింది . క్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగ రథచక్రాలలోలోకి ప్రతాప వంతుడైన వాయు పుత్రుని ఆహ్వానించారు .స్తంభాది మొదలగు అభిమాన దేవతలకు రథ శక్తి హోమం నిర్వహించారు. రథాన్ని లాగేందుకు తక్షకుడిని, కర్కోటకుడిని ఆహ్వానించి ప్రాణ ప్రతిష్ట చేశారు. రథ ప్రతిష్ట సంపూర్ణ ఫలం కోసం హోమం పూర్ణాహుతి నిర్వహించి అగ్నిహోత్రానికి ప్రత్యేక పూజలు చేశారు.శాస్త్రప్రోక్తమైన రథ ప్రతిష్టా హోమముచే జీవకళలు ఉట్టి పడునట్టు రథము స్వర్ణాలంకార శోభతమై, నాలుగు దిక్కులకు నాలుగు దిక్కులకు భగవంతుని పథములను అలంకరించారు. రథము యొక్క మూడవ తలములో గల భగవంతుని సింహాసన స్థలం లో శ్రీ లక్మీ నృసింహుని మోయుటకు సిద్ధముగా ఉన్న గరుత్మంతునితో అలారారే మహారథమునకు పూర్వ ప్రతిష్ట కుంభముచే ప్రోక్షణ నొనరించి అష్ట దిక్కులకు బలి ప్రధానమోన రించారు. శ్రీ లక్మీ నృసింహుడు మూడవ తలమున ఆశీనులను జేసీ మంగళ హారతి నొసంగిన తరవాత భక్త జనులందరు జయ గోవింద అను శబ్దములు, డప్పుల చప్పుల్లు, మంగళ వాయిద్యాలు మొగుతుండగా ఉప్పొంగిన భక్తితో రథ ప్రమణము గావించారు. రథముపై ఆశీనులైన శ్రీ కేశవుని (శ్రీ లక్మీ నృసింహుని) చూసిన వారికి పునర్జన్మ ఉండదని భక్తుల విశ్వాసం.

పోటెత్తిన భక్తజనం
రథోత్సవాన్ని పురస్కరించుకుని గర్భాలయంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకునేందుకు భక్తులు ఉదయం నుండే బారులు తీరారు .



బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు.
రథోత్సం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు సీఐ సత్యనారాయణ గౌడ్, ఎస్సై ల అద్వర్యంలో పోలీసులు బందో బస్తు ఏర్పాటు చేశారు. గర్భాలయంలోని మెట్ల మార్గం ద్వారా దర్శనానికి వెళ్లే భక్తుల క్రమబద్దీకరణ నుండి రథోత్సవం ముగిసే వరకు బందో బస్తు చర్యలను పకడ్భందిగా నిర్వహించారు.ఈ రథోత్సవం కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొన్నారు.

రైతుబజార్‌ను సందర్శించిన ఏ,ఎం,సి చైర్మన్

రైతులు, వ్యాపారుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

మౌలిక వసతుల మెరుగుదలకు చర్యలు

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తు శ్రీనివాస్ రెడ్డి

సిరిసిల్ల టౌన్ నవంబర్ 24 (జనం సాక్షి)
రైతులు, వ్యాపారులు, వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ దృష్టి సారించింది. ఇందులో భాగంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తు శ్రీనివాస్ రెడ్డి స్థానిక రైతుబజార్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు.మార్కెట్ కమిటీ డైరెక్టర్లతో కలిసి రైతుబజార్‌లో పర్యటించిన చైర్మన్ అక్కడ నెల కొన్న మౌలిక వసతుల సమస్యలు, పార్కింగ్ అస్తవ్యస్తం, కూర గాయల విక్రయాల సమయంలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా పార్కింగ్ సమస్య కారణంగా రైతులు కూరగాయలు విక్రయించుకోవడానికి, వినియోగదారులు కొనుగోళ్లు చేయడానికి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. రైతుబజార్‌లో పారిశుధ్యం, పార్కింగ్, ఇతర మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.రైతులు, వ్యాపారస్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని చైర్మన్ సత్తు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వినియోగదారులకు సైతం మెరుగైన సౌకర్యాలు కల్పించేలా అవసరమైన చర్యలు తీసుకుంటా మని పేర్కొన్నారు.రైతుబజార్‌ను మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు మార్కెట్ కమిటీ తరఫున ప్రణాళిక రూపొంది స్తున్నట్లు తెలిపారు. చైర్మన్ వెంట వైస్ చైర్మన్ గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్, డైరెక్టర్లు ధర్మారెడ్డి హారిక చందు, కొత్త రవీందర్ గౌడ్, స్వర్గం రాజు, షేక్ ఇక్బాల్, ఎలుక తిరుపతి, మొగిలి సంపత్, పయ్యావుల శ్రీకాంత్, శ్రీశైలంతో పాటు సిబ్బంది ఉన్నారు.



వడ్ల దొంగల ముఠా అరెస్ట్,రిమాండ్:వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి

కరీంనగర్నవంబర్ 24 (జనం సాక్షి)
వీణవంక మండలంలోనీ బేతిగల్ గ్రామంలో మద్యానికి బానిసలైజల్సాలకు యువకులు వరి ధన్య వడ్ల బస్తాలు అమ్మి వాటితో వచ్చిన డబ్బులతో ముఠాగా దర్జాగా కార్లలో తిరుగుతున్న సంఘటన బేతిగల్ గ్రామంలో వెలుగు చూసింది.ఇదే గ్రామానికి చెందిన రైతు మడ్డి తిరుపతి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన వీణవంకఎస్ఐ ఆవుల తిరుపతి దొంగతనానికి పాల్పడిన నలుగురు నిందితులను అరెస్ట్ చేసి,రిమాండ్ తరలించారు.ఎస్ఐ ఆవుల తిరుపతి విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన చొప్పరి అజయ్,గొట్టె రంజిత్,తాడిచెర్ల అనిల్,అంబాల శ్రీనివాస్ లు గత కొన్ని రోజులుగా కారులో రాత్రిపూట తిరుగుతూ ఎవరు లేని నిర్మానుష్య ప్రదేశంలో వరిధాన్యం నింపిఉన్న బస్తాలను టార్గెట్ చేసేవారని తెలిపారు.బేతిగల్, వల్భాపూర్,చెందిన రైతుల 23 బస్తాలు జగ్గయ్యపల్లె కు చెందిన14 బస్తాలు మొత్తం 37 బస్తాలను దొంగలించి వారు నడుపుతున్న హార్వెస్టర్లో మిగిలిన వరి ధాన్యాన్ని అమ్ముతున్నామని వాటిని జమ్మికుంటలో ఓ షాప్ యజమానిని నమ్మించి అమ్ముకున్నారని, అట్టి వరి ధాన్య బస్తాలను వాటిని స్వాధీనం చేయడం జరిగిందని అన్నారు. వారిని అరెస్ట్ చేసి వాటితో పాటు కారు, నాలుగు ఫోన్లు, రూ.3 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు.ఈ కేసులో ఈ మూటను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఏఎస్ఐ వెంకట్ రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్ళు మోహన్,కొమురయ్య,అశోక్ కానిస్టేబుళ్ళు కోమల్,రవి, శ్రీధర్,వినీత్,ప్రణయ్ లను ఎస్ఐ ఆవుల తిరుపతి అభినందించారు.





కరీంనగర్‌లో ఫ్లేవర్స్ ఆఫ్ ఆంధ్ర 23వ శాఖ ప్రారంభం

కరీంనగర్ టౌన్, నవంబర్ 24, (జనంసాక్షి)

హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఆంధ్ర వంటకాల రెస్టారెంట్ సంస్థ ఫ్లేవర్స్ ఆఫ్ ఆంధ్ర తన 23వ శాఖను కరీంనగర్‌లోని తీగలగుట్టపల్లి ప్రత్యూష ప్లాజాలో ఆదివారం ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వాసాల రమేష్, వేముల కవిత చంద్రశేఖర్, పురమల్ల శ్రీనివాస్ పాల్గొని రెస్టారెంట్‌ను ప్రారంభించారు. కరీంనగర్ నగరంలో సంస్థకు ఇదే తొలి శాఖ.ఆంధ్ర సంప్రదాయ వంటకాలతో పాటు తెలంగాణ ప్రత్యేక రుచులను కూడా వినియోగదారులకు అందించేందుకు రెస్టారెంట్‌లో ప్రత్యేక మెనూను సిద్ధం చేశారు. గోంగూర మటన్, రాజుగారి కోడి పులావ్, భీమవరం చిట్టి రొయ్యల వేపుడు, నాటుకోడి పులుసు, నల్లి ఘోష్ బిర్యానీ వంటి ఆంధ్ర ప్రత్యేక వంటకాలతో పాటు నాటుకోడి పులుసుతో రాగి సంగటి, బగారా అన్నంతో అంకాపూర్ నాటుకోడి కూర, తెలంగాణ మాంసం కూర, మానేరు చేపల పులుసు వంటి తెలంగాణ వంటకాలను అందుబాటులో ఉంచారు. ఆదివారాల్లో మటన్ తలకాయ ఫ్రై ప్రత్యేకంగా అందించనున్నారు. ప్రతిరోజూ మెనూలో లేని ప్రత్యేక వంటకాన్ని చెఫ్ తయారు చేయడం మరో విశేషం.ఈ సందర్భంగా సంస్థ సీఈఓ బి.ఎస్.వి.కె. రాజు మాట్లాడుతూ కరీంనగర్ తమకు ముఖ్యమైన నగరమని, ఇక్కడి కుటుంబాలకు అసలైన ఆంధ్ర రుచులతో పాటు తెలంగాణ వంటకాలను సరసమైన ధరల్లో అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఫ్రాంచైజీ యజమాని అక్షయ్ మాట్లాడుతూ తెలుగు సంప్రదాయ వంటకాలు, కుటుంబ విందులు, వేడుకలకు తమ రెస్టారెంట్ మంచి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. రెస్టారెంట్‌లో డైన్-ఇన్, పార్టీ బుకింగ్‌లు, అవుట్‌డోర్ క్యాటరింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు వెల్లడించారు. సంస్థ యజమానులు నడిమెట్ల గణేష్, నడిమెట్ల అక్షయ్, ఫ్రాంచైజర్ భూపతి రాజు కార్యక్రమంలో పాల్గొన్నారు.







మెట్‌పల్లి మినీ స్టేడియంలో 12వ జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

క్రీడాకారులను జెండా ఊపి ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి..

మెట్‌పల్లి: నవంబర్ 24, జనంసాక్షి :

జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ (ఏఅం) ఆధ్వర్యంలో 12వ జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ మరియు ఎంపిక పోటీలు మంగళవారం మెట్‌పల్లి మినీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు.వేంపేట గ్రామానికి చెందిన కీ.శే. ఏలేటి భూధమ్మ స్మారకార్థం ఏఅం జనరల్ సెక్రటరీ ఏలేటి ముత్తయ్య రెడ్డి ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి హాజరై జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ప్రోత్సాహకరంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ బత్తుల నరేష్, నాయకులు ధోనికెల్ నవీన్, అరిసె మురళి, పీటీ గంగాధర్, రాందాస్ ప్రముఖ న్యాయవాది జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఉపాధ్యక్షులు గజెల్లి రాందాస్ , బైకనీ కొమురయ్య, కార్తీక్, వ్యామ ఉపాధ్యాయులు లక్ష్మణ్, ప్రకాష్,సరిత, అనూష, నాగేంద్ర, రాజేష్, దిలీప్, వట్టి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

జేసీఐ జోన్-12 కాన్ఫరెన్స్‌లో కరీంనగర్ శాతవాహనకు అవార్డుల పంట

సభ్యుల సమిష్టి కృషి, సేవా స్ఫూర్తికి దక్కిన గుర్తింపు : అవుల సుధాకర్

కరీంనగర్ టౌన్, నవంబర్ 24, (జనంసాక్షి)

హైదరాబాద్‌లో జేసీఐ ఇండియా జోన్?12 ఆధ్వర్యంలో నిర్వహించిన జోన్ కాన్ఫరెన్స్‌లో జేసీఐ కరీంనగర్ శాతవాహన పలు విభాగాల్లో అవార్డులు సాధించింది. 2026 సంవత్సరంలో సంస్థ చేపట్టిన సేవా, సామాజిక, నాయకత్వ, సంస్థాగత కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డులు లభించాయని సంస్థ అధ్యక్షుడు జేఎఫ్ఎం అవుల సుధాకర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ విజయాన్ని వ్యక్తిగత విజయంగా కాకుండా సంస్థలోని ప్రతి సభ్యుడి సమిష్టి కృషికి దక్కిన గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. సభ్యుల అంకితభావం, క్రమశిక్షణ, సమన్వయం, సేవా స్ఫూర్తితోనే ఈ గుర్తింపు సాధ్యమైందని పేర్కొన్నారు. పూర్వ అధ్యక్షుడు సయ్యం సాయిబాబు, కార్యదర్శి లక్ష్మణ్ కుమార్ గొల్ల, తేజస్విని, శ్రుతి, గంగుల శ్రీకర్, జాహ్నవితో పాటు ప్రతి సభ్యుడి సహకారం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో యువతలో నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం, వ్యాపార నైపుణ్యాల పెంపుతో పాటు విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, యువత నైపుణ్యాభివృద్ధికి సంబంధించిన మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సంస్థను జోన్, జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు పొందేలా బలోపేతం చేస్తామని అన్నారు.అవార్డులతో ప్రోత్సహించిన జోన్ ప్రెసిడెంట్, జెడ్పీపీలు, జోన్ నాయకత్వ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఏడాది పొడవునా సభ్యులు చేసిన నిరంతర కృషికి ఈ అవార్డులు నిదర్శనమని, భవిష్యత్తులోనూ ఐకమత్యంతో మరిన్ని విజయాలు సాధిస్తామని అవుల సుధాకర్ ధీమా వ్యక్తం చేశారు.



మృత్యువు రోడ్డు ప్రమాదం రూపంలో ఇద్దరు యువకులను బలితీసుకుంది

ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

ముస్తాబాద్ నవంబర్ 24 (జనం సాక్షి)

ముస్తాబాద్ మృత్యువు రోడ్డు ప్రమాదం రూపంలో ఇద్దరు యువకులను బలితీసుకుంది. ముస్తాబాద్ మండలం బంధనకల్ స్టేజీ సమీపంలో సోమవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందగా, మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.బంధనకల్ గ్రామ సమీపంలో ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన డీసీఎం వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న ముగ్గురూ తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద తీవ్రతకు ఒక యువకుడి చేయి తెగిపడటంతో ఘటనాస్థలంలో హృదయవిదారక పరిస్థితి నెలకొంది. ఈ ప్రమాదంలో కస్తూరి మణికుమార్ (మహేందర్) అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన జస్వంత్ చికిత్స పొందుతూ మరణించాడు. భరత్ అనే మరో యువకుడు ఛాతీ భాగంలో తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతుల్లో ఒకరైన కస్తూరి మణికుమార్ ఎర్రవెల్లిలోని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నివాసంలో వంటమనిషిగా పనిచేస్తున్నట్లు తెలిసింది.

(ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ)

ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన డీసీఎం వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ప్రమాద స్థలాన్ని పరిశీలించి, ఘటన జరిగిన తీరును పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్వాధీనం చేసుకున్న వాహనాన్ని పరిశీలించారు. ఎస్పీ వెంట డి.ఎస్.పి నాగేంద్ర చారి, రూలర్ సిఐ నాగేశ్వరరావు, స్థానిక ఎస్సై జ్యోతి, పోలీస్ సిబ్బంది ఉన్నారు



పంచ్ విసిరితే పతకం ఖాయం

- చిచ్చర పిడుగు కరాటే కిడ్ అయాన్ష్
- ఒకే టోర్నమెంట్‌లో రెండు బంగారు పతకాలు కైవసం..

గోదావరిఖని జనంసాక్షి:

కరాటేలో పంచ్‌లు విసురుతూ ప్రత్యర్థులను దీటుగా ఎదుర్కొంటూ పతకాల వేటలో దూసుకెళ్తున్నాడు గోదావరిఖనికి చెందిన తొమ్మిదేళ్ళ చిచ్చర పిడుగు రాకం అయాన్ష్. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఏఆర్ గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించిన ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి ఒకే టోర్నమెంట్‌లో రెండు బంగారు పతకాలను సాధించి సత్తా చాటాడు. కటా, స్పారింగ్ విభాగాల్లో పోటీపడి ప్రత్యర్థులపై పైచేయి సాధించి ఈ ఘనతను సొంతం చేసుకున్నాడు. గోదావరిఖని తిలక్‌నగర్ డౌన్‌కు చెందిన రాకం శ్వేత-కిరణ్ ల ద్వితీయ కుమారుడు అయాన్ష్ చంద్రశేఖర్ నగర్‌లోని గుడ్ మార్నింగ్ గ్రామర్ స్కూల్‌లో నాలుగో తరగతి చదువుతున్నాడు. చదువుతోపాటు కరాటేపై ఆసక్తి పెంచుకున్న అయాన్ష్ గత కొంతకాలంగా డ్రాగన్ షోటోకాన్ కరాటే క్లబ్ కోచ్ చందు పసునూటి వద్ద శిక్షణ పొందుతున్నాడు. చిన్న వయసులోనే కరాటేలో మెలకువలు నేర్చుకుంటూ తన ప్రతిభను పోటీల వేదికపై నిరూపించుకుంటున్నాడు. అయాన్ష్ పతకాలు సాధించడం ఇదే మొదటిసారి కాదు. గత మార్చిలో జగిత్యాల జిల్లా ధర్మపురి, మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్‌లో ఒకేరోజు నిర్వహించిన రెండు వేర్వేరు కరాటే టోర్నమెంట్లలో తొలిసారిగా బరిలోకి దిగిన అయాన్ష్ వరుసగా రజత, కాంస్య పతకాలను సాధించి తన క్రీడా ప్రస్థానానికి శ్రీకారం చుట్టాడు. తాజాగా జరిగిన ఆల్ ఇండియా ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లో ఏకంగా రెండు స్వర్ణ పతకాలు సాధించి తన ప్రతిభను మరింత పదును పెట్టుకున్నాడు. పట్టుదల, నిరంతర సాధన ఉంటే చిన్న వయసులోనే గొప్ప విజయాలు సాధించవచ్చని అయాన్ష్ నిరూపిస్తున్నాడు. కాగా ఒకే టోర్నమెంట్‌లో రెండు బంగారు పతకాలు సాధించిన అయాన్ష్‌ను తల్లిదండ్రులు రాకం శ్వేత-కిరణ్, అన్నయ్య రిషిక్, గుడ్ మార్నింగ్ గ్రామర్ స్కూల్ కరస్పాండెంట్ అదర్సండే సమ్మారావు, ప్రిన్సిపాల్ ఓ.సమ్మిరెడ్డి, డైరెక్టర్ చందుపట్ల తిరుపతిరెడ్డి, డ్రాగన్ షోటోకాన్ కరాటే క్లబ్ కోచ్ చందు పసునూటి హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

